


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 29-07-2022 సంపుటి : 03 సంచిక : 299 పేజీలు : 4 వెల : రూ 3-00


## 'రాష్ట్రపతి' వివాదం.. దద్దరిల్లిన పార్లమెంట్

### కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలంటూ భాజపా డిమాండ్



దిల్లీ: రాష్ట్రపతి పదవిని అగౌరవపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంట్‌లో భాజపా సభ్యులు నిరసనకు దిగి నినాదాలు చేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి పదవిని అవమాన పరిచిందని.. ఆ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గురువారం లోక్‌సభలో డిమాండ్ చేశారు. అత్యున్నత పదవిలో ఉన్న మహిళకు జరిగిన అవమానాన్ని సోనియా గాంధీ ఆమోదించారంటూ ఇరానీ విరుచుకుపడ్డారు. ఆమె బలహీన వర్గాలకు వ్యతిరేకమంటూ దుయ్యబట్టారు. దీనిపై ఉభయ సభలు దద్దరిల్లాయి. దీంతో ఈరోజు కూడా వాయిదాలపర్వం కొనసాగుతోంది.మరోపక్క కొవిడ్ నుంచి కోలుకొని సభకు వచ్చిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా స్పందించారు. దీనిపై పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలియజేస్తోన్న భాజపా ఎంపీలకు మద్దతు పలికారు. 'ఇది ఉద్దేశపూర్వంగా చేసిన అభ్యంతరకర వ్యాఖ్య. దీనిపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రపత్ని అంటూ కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరీ వాడినపదం ఈ దుమారానికి దారి తీసింది. కాగా ఈ నిరసనల నేపథ్యంలో ఆయన వెంటనే క్షమాపణలు తెలియజేశారు. పొరపాటున నోరు జారినట్లు అంగీకరించారు. ధరలపెరుగుదల, జీఎస్టీ, అగ్నిపథ్‌పై దేశ ప్రజల దృష్టి మరల్చేందుకు ఈ విషయాన్ని భాజపా పెద్దది చేస్తోందని విమర్శించారు. కాగా, ఈ నిరసనలపై సోనియా స్పందిస్తూ.. ఆయన ఇప్పటికే క్షమాపణలు చెప్పారని మీడియాకు వెల్లడించారు.రాష్ట్రపతి వివాదంపై అధికార, ప్రతిపక్ష నేతల నినాదాలతో ఉభయ సభలు వాయిదాపడ్డాయి. ఆ తర్వాత కూడా దీనిపై సోనియా క్షమాపణలు చెప్పాలంటూ భాజపా నేతలు సభలో కొంతసేపు నినాదాలు చేశారు. ఈ క్రమంలో కమలం పార్టీ నేత రమాదేవి వద్దకు సోనియా వెళ్లి మాట్లాడుతుండగా.. మధ్యలో స్మృతి ఇరానీ జోక్యం చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ అధినేత్రి .. 'నాతో మాట్లాడొద్దు'అంటూ స్మృతిని వారించారు. ఆమె స్పందించిన తీరు తమను భయానికి గురిచేసిందని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తోన్న ముగ్గురు సభ్యులపై నేడు సస్పెన్షన్ వేటు పడింది. ఈ వారం మొత్తం వారు సభకు హాజరయ్యేందుకు అనుమతి లేదు.

## ఆంధ్రప్రదేశ్‌లో నాశనం అవుతున్న విద్యావ్యవస్థ

### విద్యావ్యవస్థకు శాపంగా మారిన జీవోలను రద్దు చేయాలి : నారా లోకేశ్

అమరావతి జూలై 28 ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను నాశనం చేసేందుకు వైసీపీ సర్కార్ కంకణం కట్టుకుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దుయ్యబట్టారు. 117, 128, 84,85 జీవోలతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీరని నష్టంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం అమలు పేరుతో పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ కోసం విడుదల చేసిన జీవోలు విద్యావ్యవస్థను ప్రమాదంలో పడేసే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీ హయాంలో నాణ్యమైన విద్యలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉండగా నేడు 19వ స్థానానికి పడిపోవడం బాధకరమని అన్నారు. కొత్త జీవోల వల్ల ఉపాధ్యాయులు 24 నుంచి 30 పీరియడ్లు బదులు వారానికి 40 నుంచి 48 పీరియడ్లు పనిచేయాల్సిన పరిస్థితిని తీసుకువస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈడీ సోదాలపై స్పందించిన క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్

హైదరాబాద్: క్యాసినో నిర్వహిస్తూ కోట్ల రూపాయల హవాలాకు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న చీకోటి ప్రవీణ్ స్పందించాడు. క్యాసినో విషయంలోనే ఈడీ అధికారులు సోదాలు చేసినట్టు మీడియాతో చెప్పాడు. మనదేశంలోని గోవాలో క్యాసినో లీగల్ అని ప్రవీణ్ చెప్పుకొచ్చాడు. దీంతోపాటు నేపాల్, ఇండోనేషియాలో క్యాసినో లీగల్ అని తెలిపాడు.తాను చేసింది లీగల్ వ్యాపారమేనని అన్నాడు. తానొక సామాన్య వ్యక్తినని ప్రవీణ్ వ్యాఖ్యానించాడు. ఈడీ అధికారులకు కొన్ని సందేహాలు ఉన్నాయని.. అందుకే వాళ్లు వివరణ అడిగారని చెప్పాడు. వాళ్లు కొన్ని ప్రశ్నలు వేస్తే సమాధానాలు చెప్పానని అన్నాడు. వారికి ఏమేం వివరాలు కావాలో చెప్తానని ప్రవీణ్ మీడియాతో వెల్లడించాడు. సోమవారం మరోసారి విచారణకు రమ్మన్నారని, హాజరవుతానని పేర్కొన్నాడు.



## వ్యవసాయ మోటర్లకు మీటర్లతో కలిగే లాభాలను వివరించండి : ఏపీ సీఎం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ మోటర్లకు మీటర్ల బిగింపు వల్ల కలిగే లాభాలను వివరించేందుకు అధికారులు రైతులకు లేఖలు రాయాలని ఏపీ సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇవాళ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మోటర్లకు మీటర్లు బిగించి అమలు చేస్తున్న శ్రీకాకుళంలో కలిగిన లాభాలను వివరించాలని సూచించారు.మీటర్ల బిగింపు వల్ల రైతుపై ఎటువంటి భారం పడదని తెలిపారు. విద్యుత్ బిల్లు అంతా ప్రభుత్వమే చెల్లిస్తున్న విషయాన్ని రైతులకు వివరించాలని పేర్కొన్నారు. వ్యవసాయ పంపుసెట్లకోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కనెక్షన్లు మంజూరుచేయాలని వెల్లడించారు. థర్మల్ కేంద్రాల వద్ద సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆ ఫలితాలు ఇప్పుడు కనబడుతున్నాయ్: మోదీ



హిమ్మాత్‌నగర్: కర్బన ఉద్గారాలు తగ్గించడంతో పాటు విదేశీ చమురు దిగుమతులపై ఆధారపడడాన్ని పరిమితం చేయాలన్న ఉద్దేశంతో పెట్రోల్‌లో ఇథనాల్ వినియోగించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.గత ఎనిమిదేళ్ల వ్యవధిలో ఇది 10 రెట్లు పెరిగినట్టు ప్రధాని నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) వెల్లడించారు. 2004లో పెట్రోల్‌లో 40కోట్ల లీటర్ల ఇథనాల్ కలపగా.. తాజాగా అది 400 కోట్ల లీటర్లకు పెరిగిందన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరిగిందని మోదీ వెల్లడించారు.గుజరాత్‌లో సబర్ డెయిరీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడారు. రైతుల వార్షిక ఆదాయాన్ని పెంచేందుకు గత ఎనిమిదేళ్లుగా చేస్తున్న నిరంతర ప్రయత్నాల ఫలితాలు ఇప్పుడు కనబడుతున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం, చేపల పెంపకం, తేనె ఉత్పత్తి వంటి వ్యవసాయానుబంధ వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం మరింతగా పెరిగిందన్నారు. ప్లాస్టిక్‌తో పశువులకు హాని ఉండటంతో దానిపై నిషేధం విధించినట్టు ప్రధాని తెలిపారు.

## కేంద్రం కంటే ఏపీ ఆర్థిక స్థితి బెటర్.. ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ జూలై 28 ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉందని, వైఎస్ జగన్ లాంటి సమర్థ నాయకత్వం చేతిలో ప్రభుత్వం పని చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రస్తావించారు. ఏపీ ఆర్థిక స్థితిపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అసలు రాష్ట్రాల విషయంలో కేంద్రం తీరు సరిగా లేదని ఆయన మండిపడ్డారు. ఈమేరకు గురువారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి మెరుగ్గానే ఉంది. చంద్రబాబు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ, రాష్ట్రం సీఎం జగన్ లాంటి సమర్థ నాయకుడి చేతిలో ఉంది. ఒకరకంగా కేంద్రం కంటే ఏపీ పరిస్థితినే ఆర్థికంగా మెరుగ్గా ఉంది. 2021-22 సంవత్సరంలో కేంద్రం జీడీపీ 57 శాతంగా ఉంది. ఏపీ జీడీపీ ఐదో స్థానంలో ఉంది. ఎగుమతుల్లోనూ ఏపీ ఎంతో అభివృద్ధి సాధించింది. కానీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల ఆదాయం తగ్గింది. కేంద్రానికి పన్నుల ఆదాయం పెరిగినా రాష్ట్రాలకు మాత్రం సరైన వాటా ఇవ్వడం లేదు. 41 శాతం పన్నుల వాటా కేంద్రం ఇస్తున్న దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. సెస్, సర్‌ఛార్జీలు కేంద్రం ఏటా పెంచుతోంది. కానీ, ఆ ఆదాయం మాత్రం కేంద్రం ఇవ్వడం లేదు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సైతం ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్రాల అప్పుల గురించి మాట్లాడుతున్న కేంద్రం.. తన అప్పుల సంగతిపై ఏం చెబుతుందని ఎంపీ విజయసాయిరెడ్డి నిలదీశారు. 2014-19లో కేంద్రం అప్పులు 60 శాతం పెరిగితే , చంద్రబాబు హాయంలో రాష్ట్రంలో 117 శాతం అప్పులు పెరిగాయి. కేంద్రం 2019 నుంచి ఇప్పటి వరకు 50 శాతం అప్పులు చేస్తే, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో కేవలం 43 శాతం అప్పులు మాత్రమే పెరిగాయి. నాటి చంద్రబాబు ప్రభుత్వం అయిదుగురు కోసం పని చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అయిదు కోట్ల మంది ప్రజల అభివృద్ధికి పని చేస్తుంది అని ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## మరో వివాదంలో చిక్కుకున్న కేఏ పాల్



అమరావతి జూలై 28 మత ప్రచారకుడు, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరో వివాదంలో చిక్కుకున్నాడు. కాకినాడలో ఉన్న ఆయన కార్లను రత్నకుమర్ అనే వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడు . కేఏ పాల్ తనకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలని వాటిని అడిగితే తనను బెదిరిస్తున్నారని రత్నకుమార్ ఆరోపించాడు. నిన్న పాల్ కాన్వాయ్‌లో ఉండే రెండు కార్లను రాత్రి రత్నకుమార్ తన షెడ్‌లో పెట్టుకున్నాడు.ఇవాళ వాటిని తీసుకునేందుకు వచ్చిన పాల్ డ్రైవర్లకు రత్నకుమార్ అనుచరుల నుంచి వ్యతిరేకత రావడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. కేఏ పాల్ డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాటిని ఇచ్చిన తరువాతనే వాహనాలను తీసుకెళ్లండని రత్నకుమార్ అనుచరులు మొండికేశారు. దీంతో కేఏ పాల్‌కు చెందిన బౌన్సర్లు వాహనాలను తీసుకెళ్లేందుకు రాగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలతో మాట్లాడే ప్రయత్నాలు చేశారు. ఈ విషయంపై ఇరువర్గాల నుంచి ఫిర్యాదులను తీసుకుని విచారణ చేపడుతున్నారు.

## వరద బాధితుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది: చంద్రబాబు

ఏలూరు: వరద బాధితుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసిందని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. వరద బాధితులకు రూ. 2 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. రూ. 2వేలతో ప్రజల కష్టాలు పూర్తిగా తీరుతాయా? అని చంద్రబాబు ప్రశ్నించారు. పోలవరంకట్టలేమని చేతులెత్తేశారని ఎద్దేవాచేశారు. బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు తెలిపారు.చంద్రబాబు మరో విడత వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. పోయిన వారం రెండు రోజుల పాటు ఆయన ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటించి బాధితులను కలిశారు. అప్పుడే విలీన మండలాలకు కూడా వెళ్లాలని భావించినా అప్పటికి ఆ ప్రాంతంలో వరద ఉధృతి తగ్గకపోవడంతో ఆ పర్యటన వాయిదా పడింది. గురువారం ఉదయం ఆయన ఇక్కడి నుంచి బయలుదేరి కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటిస్తారు. ఆ రాత్రి ఆయన భద్రాచలంలో బస చేస్తారు. శుక్రవారం ఉదయం రామాలయాన్ని సందర్శించి పూజలు చేస్తారు. అదేరోజు ఎటపాక, కూనవరం, వర రామచంద్రాపురం మండలాల్లో బాధితులను పరామర్శిస్తారు.



# సంపాదకీయం

శుక్రవారం 29-07-2022

## ఇండియాఆఫ్రికా కొత్త బంధాలు

బ్రిటిష్‌వారితో పాటు ఇతర సామ్రాజ్యవాద దేశాల నుంచి స్వాతంత్ర్యం సాధించుకునే క్రమంలో ప్రపంచ దేశాలు భారత్ స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక ఆదర్శంగా తీసుకుంటాయి. ముఖ్యంగా మహాత్మాగాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించడాన్ని స్ఫూర్తిగా తీసుకుని నెల్సన్ మండేలా వంటి నాయకులు ఆఫ్రికా దేశాలకు వెలుగులు నింపారు. అందుచేతనే ఆఫ్రికా దేశాలకు భారత్ ఎల్లప్పుడూ ఒక మార్గదర్శకంగా నిలిచింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత భారత్–ఆఫ్రికన్ దేశాలు ఇరు వర్గాల ఉమ్మడి ప్రయోజనాల కోసం వాణిజ్య వర్తక సంబంధాలు మెరుగుపరుచుకోవాలి. ముఖ్యంగా పెట్టుబడులు పెరగాలి. అభివృద్ధి సాధించాలి. అందులో భాగంగా ప్రస్తుతం 'ది ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా–ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ' పేరుతో ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టుకునే విధంగా అక్కడ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ అవకాశాన్ని భారతదేశం సద్వినియోగం చేసుకోవాలి. ఇరు వర్గాల మధ్య ఉన్న స్నేహ బంధం, ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు నడుం బిగించాలి. ఇప్పటికే ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ ప్రయత్నాలు ఫలించి 30 మిలియన్ల జనాభా పేదరికం నుంచి బయటపడింది. 2063 నాటికి ఆఫ్రికా దేశాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సింగిల్ విండో, సింగిల్ ఓపెన్ మార్కెట్ వంటి విధానాలతో ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ పని ప్రారంభించింది. భారత్‌తో అనేక ఒప్పందాలు చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫ్రికా, ఇండియా అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక ప్రాజెక్టులు ఇరు దేశాలలో ప్రారంభించారు. రాయితీలతో కూడిన ఋణాలు, గ్రాంట్స్ ఇవ్వటం లాంటివి చేశారు. 'కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం' ద్వారా ఇరు ప్రాంతాల ఆర్థిక సామాజిక సంబంధాలు మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకూ ఆఫ్రికా దేశాలలో భారత్ 70 బిలియన్ల అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఎల్‌ఓసీ కింద 12.26 బిలియన్ల అమెరికన్ డాలర్ల సహాయం చేస్తున్నది. వీటి ద్వారా ఇప్పటికే 193 ప్రాజెక్టులు పూర్తి చేసారు. 66 ప్రాజెక్టులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 88 ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. ఈ పెట్టుబడులన్నీ పెట్రోల్, గ్యాస్, గనులు, బ్యాంకింగ్, ఫార్మా, వస్త్ర, ఆటోమొబైల్, వ్యవసాయ రంగంలో ఉన్నాయి. ఆఫ్రికా అందిస్తున్న ఈ పారిశ్రామిక విధానాలను మనం అందిపుచ్చుకుని ముందుకు సాగాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు, పోర్టులు, విమానాశ్రయాల నిర్మాణానికి ఉపయోగించుకోవాలి. గత వారం జరిగిన 17వ 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ–ఎగ్జిమ్ బ్యాక్ కాన్‌క్లేవ్ ఆన్ ద ఇండియా–ఇండో ఆఫ్రికా గ్రోత్ పార్ట్‌నర్ షిప్' సమావేశంలో వివిధ ఆఫ్రికా దేశాల అధినేతలు, అధికారులు భారతదేశ పెట్టుబడుల మీద పలు నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇండియా, ఆఫ్రికా బైలేటరల్ ట్రేడ్, పెట్టుబడుల మీద ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ నిర్ణయం తీసుకోనుంది. భారతీయ వాణిజ్యవేత్తలు, సంస్థలు, ఆఫ్రికాతో స్వేచ్ఛా వాణిజ్యం కోసం పలు ప్రయత్నాలు చేస్తున్నారు. మనదేశంలో తయారైన వివిధ రకాల వస్తువులు, సరుకులను ఆఫ్రికా దేశాలలో అమ్ముకొనుటకు ఓపెన్ మార్కెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే ధోరణి యూరప్, గల్ఫ్, ఆఫ్రికా ఖండంలో కూడా ఉండేలా కృషి చేస్తున్నారు. మన దేశం ముఖ్యంగా ఆఫ్రికాతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటీ సర్వీసులు, హెల్త్, విద్య తదితర రంగాలలో అభివృద్ధి సాధించేలా ముందుకు సాగుతున్నది. మొబైల్ పేమెంట్ సొల్యూషన్ ఇన్సూరెన్స్, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో సహకారం పెంపొందించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఫార్మా, ఆరోగ్య రక్షణకు వ్యాక్సిన్ (టీకా), టెలీ మెడిసిన్, మందుల తయారీ రంగాలలో పెట్టుబడులను మరింత బలోపేతం చేయాలి. డిజిటల్ సెక్టార్‌పై దృష్టి సారించాలి. 2063 నాటికి డిజిటల్ రూపంలోకి మారే దిశగా అన్ని ఆఫ్రికా దేశాలు అడుగులు వేస్తున్నాయి. ఆహార రంగంలోనూ అభివృద్ధి సాధించాలి. ఆహార పదార్థాలను నిలువ చేయడానికి 'కోల్డ్ స్టోరేజ్ హెడ్స్' నిర్మించాలి. యువతకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. 2017 నుంచి 50 వేల మంది ఆఫ్రికన్ విద్యార్థులకు మన దేశం 'ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్' ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు ఇస్తోంది. 'ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోపరేషన్ ప్రోగ్రాం' ఆధ్వర్యంలో ఆఫ్రికా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నారు. సైంటిఫిక్ టెక్నాలజీ కోపరేషన్ కూడా అందిస్తున్నారు. నేటికీ ఆఫ్రికా దేశాలలో 90 శాతం మహిళలు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. వీరందరూ ఎక్కువగా విద్య, ఆరోగ్య రంగంలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఏఎఫ్‌సీఎఫ్‌టీఏ ప్రకటిస్తున్న ఆర్థిక విధానాలను మన దేశం అందిపుచ్చుకోవాలి. ఇరు ప్రాంతాల నేతలు కీలక నిర్ణయాలు తీసుకుని అభివృద్ధికి కృషి చేయాలి. ధనిక దేశాల ఒత్తిడి, దోపిడి నుంచి బయట పడేందుకు, స్వయం సమృద్ధి సాధించేందుకు ఇండో–ఆఫ్రికా దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఒక్కటి కావాలి. లేకపోతే భవిష్యత్తులో బడా దేశాల చేతిలో నలిగిపోక తప్పదు.

## మాడుగలలో బలహీనపడుతున్న టీడీపీ



విశాఖపట్టణం, జూలై 28, టీడీపీ ఆవిర్భావం తర్వాత రెండు దశాబ్దాలపాటు విశాఖ జిల్లా మాడుగులలో ఆ పార్టీ హవానే నడిచింది. 2004లో కాంగ్రెస్ నుంచి కరణం ధర్మశ్రీ గెలిస్తే.. 2009లో గవిరెడ్డి రామానాయుడు తిరిగి టీడీపీ వశం చేశారు. గత రెండు ఎన్నికల్లో మాత్రం వైసీపీదే హవా. ఇక్కడ వైసీపీ నుంచి గెలిచిన బూడి ముత్యాల నాయుడు ప్రస్తుతం డిప్యూటీ సీఎం. విపక్షానికి ఛాన్స్ ఇవ్వకుండా పాతుకుపోతున్నారు ముత్యాల నాయుడు. ఇదే సమయంలో టీడీపీ కూడా మాడుగులలో బలహీన పడుతోంది. కేడర్ ఉన్నప్పటికీ సింగిల్ లీడర్ షిప్ సమస్య వేధిస్తోందట. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి .. పార్టీ ఇన్చార్జ్ పీవీజీ కుమార్ వర్గాల మధ్య రాజకీయ శత్రుత్వం పెరుగుతోందే తప్ప తరగడం లేదు. ఇంచార్జ్ పదవి ఊడిన తర్వాత గవిరెడ్డి వర్గ రాజకీయాలకు తెరతీశారట. ఇంఛార్జ్‌గా ఉన్న పీవీజీ కుమార్‌కు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు నిర్వహించడంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. చోడవరం మినీ మహానాడు తర్వాత అనకాపల్లి జిల్లాలో పార్టీ పరిస్థితులపై నియోజకవర్గాల వారీగా సమీక్షలు జరిపారు చంద్రబాబు. ఆ సమావేశం సైతం బలపరీక్షకు వేదికగా మార్చుకునేందుకు మాజీ ఎమ్మెల్యే రామానాయుడు ప్రయత్నించడం అధినేత ఆగ్రహానికి కారణమైంది. రామానాయుడికి అనుకూలంగా కొందరు కార్యకర్తలు నినాదాలు చెయ్యడంపై చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారట. ప్రస్తుతం పీ.వీ.జీ.కుమార్ నాయకత్వంలో పార్టీ విజయానికి కృషి చెయ్యాలని.. టికెట్ విషయం తనకు వదిలి పెట్టాలని అధినేత స్పష్టంగా చెప్పేశారట. ఆ తర్వాత మాడుగులలో పరిస్థితులు మరింత దిగజారాయట. ఇటీవల మండలస్థాయిలో పార్టీ కమిటీల నియామకం జరిగింది. ఇన్చార్జ్ హోదాలో పీవీజీ కొందరి పేర్లను సూచిస్తు టీడీపీ ఆఫీస్‌కు జాబితా పంపించారట. మాజీ ఎమ్మెల్యే వర్గంలోని వాళ్లకు పదవులు దక్కలేదట. దీంతో రెండు వర్గాలు వీధి పోరాటాలకు దిగుతున్నాయి. అరుపులు, కేకలతో పార్టీ సమావేశాలను రచ్చరచ్చగా మార్చేస్తున్నాయి. అధినేత వార్నింగ్ ఇచ్చినప్పటికీ పరిస్థితులు మారలేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తీరాలనే పట్టుదలతో ఉన్న మాజీ ఎమ్మెల్యే రామానాయుడు లాబీయింగ్ ముమ్మరం చేశారట. ఐతే, పార్టీ కేంద్ర కార్యాలయంలో కొందరు తనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారనే అనుమానం ఉందట. పొమ్మనలేక పోగబెడుతున్నారని భావించి.. మాజీ ఎమ్మెల్యే ఇతర పార్టీల వైపు చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వైసీపీ పిలుస్తోందని.. జనసేన టికెట్ ఆఫర్ చేసిందనే చర్చ నడుస్తోంది. ఐతే, అవేవీ వాస్తవం కాదని.. ప్రత్యర్థుల వ్యూహంలో భాగమేనని రామానాయుడి ఆరోపణ. ఎన్నికల నాటికి అధిష్ఠానం తిరిగి తనకే బాధ్యతలు అప్పగిస్తుందనే ధీమాతో ఉన్నారాయన. ఈ తలనొప్పి భరించడమే కష్టం అనుకుంటే.. ఇంకోవైపు పైలా ప్రసాదరావు అనే టీడీపీ నేత అలజడి రేపుతున్నారట. మాడుగల సమస్య టీడీపీ పెద్దలకు తెలియంది కాదు. కానీ.. సమస్యను సకాలంలో పరిష్కరించకపోతే మొదటికే మోసం రావొచ్చని తెలుగు తమ్ముళ్లు అభిప్రాయ పడుతున్నారట. మరి.. చంద్రబాబు ఏం చేస్తారో చూడాలి.

## సిక్కోలులో మూడు గొడవలు...ఆరు గ్రూపులు

శ్రీకాకుళం, జూలై 28, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా. 2019 ఎన్నికల్లో జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8 చోట్ల వైసీపీ జెండా ఎగిరింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇద్దరు మంత్రులతోపాటు అసెంబ్లీ స్పీకర్ కూడా ఇక్కడి వారే. ఈ మూడేళ్ల కాలంలో జిల్లా వైసీపీ నేతలకు మరిన్ని కీలక పదవులు లభించాయి. అధికారపార్టీ ఇచ్చిన ప్రాధాన్యంతో నేతలంతా ఫుల్ హ్యాపీస్. వచ్చే ఎన్నికల్లో జిల్లాను క్లీన్ స్వీప్ చేస్తారని పార్టీ పెద్దలు ఆశిస్తుంటే.. ఎమ్మెల్యేల తీరు మాత్రం రివర్స్. నియోజకవర్గాల్లో పొలిటికల్ సీన్లు మారిపోతున్నాయ్. నిన్న మొన్నటి వరకు ఎలక్షన్ టు ఎలక్షన్ రాజకీయాలు నడిస్తే.. ఇప్పుడు ప్రతి చిన్న అంశాన్నీ పెద్ద సమస్యగా చిత్రీకరిస్తున్నారు. అందులోనే రాజకీయ లబ్ధి ఆశించే వర్గాలు పెరిగిపోయాయి. శ్రీకాకుళం అసెంబ్లీని మినహాయిస్తే.. వైసీపీ గెలిచిన మిగిలిన నియోజకవర్గాల్లో వందశాతం గ్రూపు రాజకీయాలు వాడీవేడీగా ఉన్నాయి. అసంతృప్తులను.. అసమ్మతి నేతలను సెట్ చేయడంలో ఎమ్మెల్యేలు.. అక్కడి పార్టీ నేతలు చేతులు ఎత్తేయడం కేడర్‌ను కలవరపెడుతోందట. గత ఎన్నికల్లో వైసీపీకి చిక్కని ఇచ్ఛాపురం, టెక్కలిలో అయితే వైసీపీ మూడు గ్రూపులుగా చీలిపోయింది. స్పీకర్ తమ్మినేని సీతారాం గెలిచిన ఆమదాలవలసలోనూ మూడు గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్యేలు ఉన్నచోట వారితో విభేదిస్తూ.. రోడ్డెక్కి మాట్లాడేస్తున్నారు నాయకులు. ఎచ్చెర్ల, పాతపట్నం, నరసన్నపేట, పలాసల్లో ఏకంగా ప్రెస్‌మీట్లే పెట్టేశారు. కీలకమైన నాలుగు నియోజకవర్గాల్లో వర్గపోరు తారాస్థాయికి చేరడం.. ఒకరినొకరు హేళనగా మాట్లాడుకోవడంతో పార్టీ బలహీన పడుతోందని అధిష్ఠానం గుర్తించిందట. మంత్రి సీదిరి అప్పలరాజు గెలిచిన పలాస, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఎమ్మెల్యేగా ఉన్న నరసన్నపేటలో రెబల్స్ డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. ఇంత వరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న ఈ రెండుచోట్లా.. పార్టీ ప్లీనరీల వేదికగా అసంతృప్తి బయటపడింది. పాతపట్నంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాటలను పార్టీ నేతలు లెక్క చేయడం లేదట. అక్కడ పార్టీ కార్యక్రమాలు బోసిపోతున్నాయని పార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. టెక్కలిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పార్టీ నేత పేరాడ తిలక్‌లకు పడటం లేదు. మధ్యలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి టెక్కలిలో పాగా వేయడానికి చూస్తున్నారు. పాతపట్నం, నరసన్నపేట, పలాసల్లో వైసీపీ తాజా పరిస్థితి.. ఎమ్మెల్యేల పనితీరులపై ఒక నివేదిక పార్టీ పెద్దలకు చేరిందట. ఆ సర్వే ఆధారంగా చర్యలు ఉంటాయని చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల్లో నెలకొన్న అసంతృప్తిని.. వర్గపోరును.. తీవ్రత.. అతి తీవ్రత అని లెక్కలు కట్టడానికి.. కొలమానాలు కూడా సరిపోవడం లేదని కొందరు వైసీపీ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారట. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, ఇసుక తదితర ఆదాయ మార్గాలు.. విభేదాలకు దారితీసి.. పార్టీ నేతల మధ్య గ్యాప్ తీసుకొచ్చాయట. లెక్కలు తేడా కొట్టి ఒకరినొకరు శత్రువులుగా చూసుకుంటున్నారట. ఎన్నికల మూడ్ క్రమేపీ బలపడుతున్న తరుణంలో నియోజకవర్గాల వారీగా వైసీపీలో నెలకొన్న విభేదాలను సెట్ చేయకపోతే మొదటికే మోసం రావొచ్చని హెచ్చరిస్తున్నారట. మా ఎమ్మెల్యే ఓడిపోతే ఓడిపోవచ్చు.. రాష్ట్రంలో మళ్లీ వైసీపీ సర్కారే వస్తుందని అసమ్మతి నేతలు చేస్తున్న ప్రకటనలు గుబులు రేపుతున్నాయట. మరి.. ఈ సమస్య త్రుతిమించకుండా పార్టీ పెద్దలు ఎలాంటి మంత్రం వేస్తారో చూడాలి.

## పులివెందుల నుంచి సునీతకు అవకాశం..?

కడప, జూలై 28, ప్రజలు ఉలిక్కిపడిన సంఘటన జరిగితే దానికి దారి తీసిన పరిస్థితులు, అందుకు కారకులను పట్టుకోవ డం, శిక్షించడం అన్నీ క్షణాల్లో జరిగిపోతుండటం చూస్తుంటా. వాస్తవంలో కాదు.. సినిమాల్లో మాత్రమే. వాస్తవంలో అదేమీ జరగదు, పైగా రాజకీయకోణం ఉన్న హత్య కేసులైతే దోషులను నిర్ధారించడం, పట్టుకోవడం చాలా చాలా ఆలస్యం అవుతుంది. కానీ. వై.ఎస్.వివేకా నందరెడ్డి కేసులో మాత్రం ఆ జాప్యానికి అంతూ పొంతూ లేకుండా పోతోంది. మరో వంక ఈ కేసు విషయంలో దోషులను ఎలగైనా పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తున్న వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకువచ్చి, కేసు గురించి మరిచిపోయేలా చేసి తన రాజకీయ ప్రయోజనానికి ఉపయోగించుకోవాలన్న కొత్త ఎత్తుగడ ఒకటి జగన్ వేస్తున్నారని తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి మూడున్నరేళ్లు గడుస్తోంది. సరిగ్గా 2019 ఎన్నికల హడావుడిలో ఉండ గా మార్చిలో వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ఇప్పటికీ ఆ కేసు తేలలేదు. ప్రతిపక్షాలో, వివే కానంద కుమార్తె సునీతో, మరెవరయినానో ఢిల్లీ వెళ్లడమో, ప్రశ్నించడమోచేస్తేనే కేసు మళ్లీ చర్చకు వస్తోం ది. అంతే తప్ప విచారణలో అడుగు ముందుపడటం లేదు. వివేకానంద రెడ్డి స్వయాన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బాబాయి అయినప్పటికీ ఈ కేసు నత్తనడకన సాగడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్య జరిగిన సమయంలో అధికారంలో ఉన్న చంద్రబాబు సర్కారే ఈ ఘాతుకానికి పాల్పడిందంటూ జగన్, ఆయన అనుచరగణం ఊరూ వాడా ప్రచారం చేశారు. ప్రభుత్వం ఈ కేసు విచారణ విషయంలో ఆస క్తి చూపడం లేదన్న విమర్శలు వచ్చాయి. పైగా వివేకానంద హత్య, విచారణలో జాప్యం అప్పటి రాజకీయ పరిణామాలు జగన్‌కి బాగా కలిసివచ్చాయి. ఈ కారణంగానే చంద్రబాబుకు ఎంతో నష్టం జరిగింది. సానుభూతి ఓటుతో జగన్ పార్టీ అధికారంలోకి వచ్చింది. జగన్ ముఖ్యమంత్రి కాగానే ముందుగా ఈ కేసు సంగతి తేల్చే స్తారని ఆయన కుటుంబం కూడా భావించింది. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా ఆయన వ్యవహరించారు. అప్పటివరకూ ఈ కేసుపై సిబిఐ విచారణకు జగన్ డిమాండ్ చేశారు. కానీ అధికారంలో కి వచ్చాక దాన్ని మరింత వేగిరం చేయాల్సింది బోయి అసలు సీబీఐ దర్యాప్తే అనవసరం అని తేల్చేరు. కానీ వివేకా కుమార్తె వదల్లేదు కోర్టును ఆశ్రయించి మరీ వివేకా హత్య కేసు దర్యాప్తు సీబీఐ చేపట్టేలా చేయగలిగారు. వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి ఈ కేసు విచారణను వేగి రం చేయాలని, హత్యకు పాల్పడినవారిని పట్టుకోవాలని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అంతేగాక సోద రుడు జగన్ హయాంలో విచారణపై తనకు నమ్మకం లేదని ఆమె అన్నారు. ఈమేరకు సుప్రీం కోర్టు ఈ కేసును సీబీఐ చేత విచారణ జరిపించాలని ఆదేశించింది. ఇక జగన్ అక్కడ నుంచి సీబీఐ దర్యాప్తునకు అడుగడుగునా అడ్డు తగిలే విధంగానే వ్యవహరించారు. సీబీఐ అధికా రుల వాహనాల మీద కడపలో దాడి జరిగినా పట్టనట్టే వ్యవహరించారు. ఈ పరి ణామాలు జగన్ మీదనే అనుమా నాలు కలిగేలా చేశాయి. ఎందుకంటే సీబీఐ దర్యాప్తు ఈ కేసులో జగన్ సంబంధీకుల వైపే వేలెత్తి చూపేదిగా ఉంది. జగన్ సమీప బంధువు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ సహా పలువురు జగన్ అస్మదీయులకు ఈ కేసులో సంబంధం ఉందన్నఅనుమానాలు వ్యక్తమయ్యాయి. కాగా క్రమంగా వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కూడా నత్తతో పోటీపడి నడుస్తుండటంతో సోదరుడు సీఎం అయినా ఈ కేసు విషయంలో అడ్డంకులు సృష్టించి దర్యాప్తు ముందుకు సాగకుండా చేస్తున్నారని సునీత ఆరోపిస్తున్నారు. అసలే ఈడీతో ఇబ్బందులు, రాష్ట్రంలో తలెత్తిన రాజకీయ అస్థిరతతో తలమునకలౌతున్న జగన్ ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు జగన్ కొత్త ఎత్తుగడ వేశారని పరిశీలకులు అంటున్నారు. వివేకాకుమార్తె, తన సోదరిసునీతను బయటపడాలని ఆయన భావిస్తున్నారు. ఎన్నికలలో పులి వెందుల సీటు సునీతకు ఆఫర్ చేశారు. ప్రతిగా వివేకా హత్య కేసు దర్యాప్తు వేగవంతం చేసేందుకు ఇక ప్రయత్నాలు చేయకూ డదన్న షరతు విధించారని అంటున్నారు. అందుకు ఆమె అంగీకరిస్తే పులివెందుల టికెట్ ఆమెకు ఇచ్చి తాను జమ్మల మడుగు నుంచి రంగంలోకి దిగడానికి సిద్ధపడ్డారంటున్నారు. తల్లి విజయలక్ష్మిని పార్టీ గౌరవ అధ్యక్షపదవి నుంచి దించేసి చెల్లి షర్మిల వద్దకు పంపిన జగన్ అవసరం తీరాక తననూ అలాగే కరివేపాకులా తీసిపడేసే అవకాశం ఉందని డాక్టర్ సునీత భావిస్తుండటంతో జగన్ ప్రతిపాదనకు ఆమె ఓకే చెప్పలేదని పులివెందులలో ఓ స్థాయిలో చర్చ జరుగుతోంది.

## కలకలలాడుతున్న రిజర్వాయర్లు

కర్నూలు, జూలై 28, ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే జిల్లాలోని జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా శ్రీశైలం ప్రాజెక్టు జూలై నెలలోనే నిండింది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 880.70అడుగులు నీటిమట్టం ఉంది. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం నీటి నిల్వ 191.6512టీఎంసీలకు చేరింది. శ్రీశైలం ప్రాజెక్టులోకి 50,927 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా సగటున 80వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి దిగువకు నీరు వదలడంతో వివిధ జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. రైతులు ఆలస్యం చేయకుండా ఖరీఫ్ పంటలు వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని గోరుకల్లు, అవుకు, వెలుగోడు రిజర్వాయర్లు నీటితో కళకళలాడుతున్నాయి. బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి లింకు ఛానల్ ద్వారా వెలుగోడు రిజర్వాయర్‌కు 14వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. వెలుగోడు రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 16.95 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.418 టీఎంసీలు నీరు రిజర్వాయర్‌లోకి చేరింది. ఎస్సార్బీసీ చరిత్రలోనే ఇప్పటి వరకు జూలై నెలలో కాల్వలకు నీటిని విడుదల చేయలేదు. అయితే గోరుకల్లు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 10 టీఎంసీలు . ప్రస్తుతం 5 టీఎంసీలు పైగా నీరు నిల్వ ఉంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు పూర్తిస్థాయి నీటి మట్టం వచ్చాక, గేట్లు ఎత్తిన తర్వాతనే ఎస్సార్బీసీ కాల్వలకు నీరు వదిలేవారు. అయితే, శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తకముందే రిజర్వాయర్‌లో 5 టీఎంసీల నీరు నిల్వ ఉండటంతో జూలై మొదటి వారంలోనే కాల్వలకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో బానకచర్ల నుంచి గోరుకల్లు రిజర్వాయర్‌కు 9వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అవుకు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 4.184 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.184టీఎంసీల నీరు నిల్వ ఉంది. అవుకు రిజర్వాయర్ కింద అధికారికంగా, అనధికారికంగా 10వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం ఈ రిజర్వాయర్‌లోకి వరద నీరు భారీగా వస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## వైసీపీలో అసంతృప్తి నేతలే టార్గెట్

విజయవాడ, జూలై 28, చంద్రబాబు రాజకీయ వ్యూహంలో దిట్ట. నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు అధికారంలోకి తిరిగి వచ్చేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తారు. ఇటు ప్రధాన మీడియా మద్దతు చంద్రబాబుకు ఉండనే ఉంది. ప్రజల్లో హైప్ తీసుకురావాల్సి ఉంది. అది ఒక్క ఆయన అనుకూల మీడియా వల్లనే సాధ్యం కావడం లేదు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఆ మీడియాలో వచ్చిన కథనాలను కూడా ఎవరూ విశ్వసించడం లేదు. వైఎస్ హయాం నుంచి జగన్ వరకూ సక్సెస్ ఫుల్ గా ఆ మీడియా పై వేసిన బాబు అనుకూల ముద్రను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఇక ప్రజల్లో హైప్ తీసుకురావాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉంది. ఇందుకు మీడియా ప్రచారం ఒక్కటే సరిపోదు. ప్రజల్లో టీడీపీ అధికారంలోకి రాబోతుందని ఊపు తేవాల్సి ఉంటుంది. అందుకే చంద్రబాబు వైసీపీలో అసంతృప్త నేతలకు గాలం వేస్తున్నట్లే కనపడుతుంది. ఎన్నికలు దగ్గర పడే సమయంలో వైసీపీని మానసికంగా బలహీనపర్చాలన్నా, క్యాడర్‌లో మరింత ఉత్సాహపర్చాలన్నా గతంలో దూరమయిన నేతలతో పాటు, వైసీపీలో అసంతృప్తిగా ఉన్న నేతలను చంద్రబాబు పార్టీలోకి చేర్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. తనపై పరుష పదజాలంతో దూషించిన వారినైనా రాజకీయం కోసం చంద్రబాబు అక్కున చేర్చుకుంటారు. అలాగే ఇప్పుడు మోహన్ బాబుతో మొదలయిందంటున్నారు. మోహన్ బాబుకు, చంద్రబాబుకు దాదాపు పదేళ్ల నుంచి రాజకీయ వైరం నడుస్తుంది. అనేక సార్లు మోహన్ బాబు చంద్రబాబును దూషించారు. వ్యక్తిగత దూషణలకు కూడా దిగారు. కానీ రాజకీయ అవసరం మోహన్ బాబును దగ్గరకు చేర్చింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని భావిస్తున్న చంద్రబాబు తొలుత సినిమా పరిశ్రమలో తనకు శత్రువులు, వైసీపీ?కి మిత్రులైన వారిని దగ్గర చేర్చుకుంటున్నారు. బాలకృష్ణ మధ్యవర్తిత్వం చేసి మోహన్ బాబును చంద్రబాబు ఇంటికి వచ్చేలా చేశారు. అందులో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. మోహన్ బాబుకు జనంలో పెద్దగా ఆదరణ లేకపోయినా ఒక వాయిస్ తనకు తోడు దొరికినట్లేనని భావిస్తున్నారు. తాను సాయిబాబా గుడి ప్రారంభోత్సవానికి ఆహ్వానించడానికి వెళ్లినట్లు మోహన్ బాబు చెబుతున్నా దానికే అయితే రెండు గంటల పాటు చర్చలు దేనికన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక రాజకీయ నేతలకు కూడా త్వరలో చంద్రబాబు గాలం వేస్తారని తెలిసింది. ముఖ్యంగా వైసీపీలో మంత్రి పదవి దక్కని అనేక మంది సీనియర్ నేతలున్నారు. వారు అసంతృప్తితో ఉన్నారు. కానీ ఇంకా రెండేళ్ల సమయం ఉండటంతో వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో కిల్లి కృపారాణి, నెల్లూరు జిల్లాలో ఆనం రామనారాయణరెడ్డి, కర్నూలు జిల్లాలో బుట్టా రేణుక, ఎస్వీ మోహన్ రెడ్డి, ప్రకాశం జిల్లాలో మానుగుంట మహీధర్ రెడ్డి, గుంటూరు జిల్లాలో కొందరు వైసీపీ నేతలను పార్టీలోకి రప్పించే ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. ద్వితీయ శ్రేణి నేతలు కాకుండా వైసీపీలో అగ్రనేతలను పార్టీలోకి రప్పించుకుని జగన్ ను మానసికంగా దెబ్బతీయాలన్న ప్రయత్నంలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారన్నది చూడాల్సి ఉంది.

## కొడాలికి తప్పని ఇంటిపోరు

విజయవాడ, జూలై 28, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఏ గడపకు వెళ్లినా చెత్త పన్నుపై నిరసనలు, విమర్శలు ఎదురౌతున్నాయా? అంటే ఔననే సమాధానం వస్తోంది. చెత్త పన్నుపై ప్రజాగ్రహాన్ని గమనించిన ఆయన తన నియోజకవర్గంలో చెత్త పన్ను వసూలు చేయవద్దని అధికారులను ఆదేశించారు. అయితే మంత్రిగా ఉండగా ఆయన మాటే శిరోధార్యంగా పరుగులు పెట్టిన అధికారులు మాజీ అయిన తరువాత ఆయన మాటను కాదు కదా.. ఆగ్రహాన్నీ, హుంకరింపునూ కూడా పట్టించుకోవడం లేదు. మీరేమన్నా సరే మా పని మాదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. చెత్త పన్ను వసూలు వద్దని ఆయన ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అధికారులు అసలే లెక్క చేయలేదు. పైపెచ్చు ప్రజల ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఈ నెల చెత్త పన్ను వసూలు టార్గెట్ ను అధికారులు ఇప్పటికే దాదాపు పూర్తి చేసేశారు. దీంతో కొడాలి నానికి గడప గడపలోనూ చెత్త పన్ను సెగే తగులుతోంది. తాను చెప్పినా అధికారులు వినకపోవడంతో ఆయనకు ఆగ్రహం వచ్చింది. ప్రజల ఎదురుగానే అధికారులపై ఆగ్రహం, అసహనం వ్యక్తం చేసి జనం వద్ద మంచి మార్కులు కొట్టేయాలని ప్రయత్నించారు. అయినా జనం నమ్మడం లేదు. మాజీ అయిన మీ మాట అధికారులు ఎందుకు వింటారు సార్ అని సెటైర్లు వేస్తున్నారు. అదే విధంగా అధికారులు కూడా ఒక ఎమ్మెల్యే మాట విని ప్రభుత్వ ఆదేశాలను నిర్లక్ష్యం చేయలేమని అదే ప్రజల ఎదుటే నానీకి అధికారులు స్పష్టంగా చెప్పేశారు. దీంతో ఈ విషయంలో సీఎంతోనే తాడో పేడో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే తాను తాడో పేడో తేల్చుకోవలసింది ముఖ్యమంత్రితో అవ్వడంతో తానొక్కడి వల్లా కాదని అనుకున్నారేమో బందర్ మాజీ మంత్రి పేర్ని నాని సహాయం తీసుకోదలిచారు. అందుకు పేర్ని నాని సైతం సై అన్నారని అంటున్నారు. అయితే వీరిద్దరూ అనుకుంటే సరిపోతుందా? పవర్ లేని మాజీలాయె. అసలు సీఎం జగన్ వీరికి అప్పాయింట్ మెంటైనా ఇస్తారా అని గుడివాడలో వైసీపీ శ్రేణులే అంటున్నారు. చెత్త పన్ను విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు సరే సరి.. కానీ పన్నుపై ప్రజాగ్రహం మాత్రం నేరుగా ఎమ్మెల్యేలపైనే వ్యక్తం అవుతోంది. ఇది తెలిసినా జగన్ పట్టించుకోవడం లేదు. మీ బాధలు మీరు పడండి. బటన్ నొక్కి జనం ఖాతాల్లో వేలకు వేలు వేస్తుంటే.. ఆ మాత్రం చెత్త పన్నుపై వారిని కన్విన్స్ చేయలేకపోతే మీరెందుకు? అని విసుక్కుంటున్నారని, ఇప్పటికే నియోజవర్గంలో ఎదురౌతున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళదామని ప్రయత్నించి భంగపడ్డ ఎమ్మెల్యేలు అంటున్నారు. మరి ఈ మాజీలకు చెత్త పన్ను విషయంలో సీఎం వద్ద ఎలాంటి మర్యాద దక్కుతుందో చూడాలి. దానికి ఆయనేమన్నారో స్పష్టత లేదు. కానీ చెత్తపన్నుపై మాత్రం నానీల ఉద్యమం ప్రారభమయిందంటున్నారు. చెత్తపన్ను విషయంలో ప్రభుత్వానికి ఎంత బ్యాడ్ నేమ్ వచ్చిందో వైసీపీ ప్రజాప్రతినిధులకు బాగా తెలుసు. మామూలుగా అయితే ఇలాంటి పన్నులు చెల్లించిన వారి దగ్గరే తీసుకుంటారు. కానీ ఇప్పుడు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పన్ను కట్టకపోతే ఇంటి ముందు చెత్త వేయండన్న హెచ్చరికలు కూడా ధర్మాన వంటి మంత్రులు చేశారు. ఇవన్నీ సీఎంకు తెలియక కాదు.

# అయోమయంలో అధికారులు....

విజయవాడ, జూలై 28, జగన్ పాలనలో కోర్టు ఆదేశాల ఉల్లంఘన, నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతుండటంతో రేపేదైనా తేడా వస్తే అధికారులే ముద్దాయిలుగా బోనులో నిలబడక తప్పని పరిస్థితి ఎదురౌతుంది.అయినా కూడా వారేం చేయలేక ఏలిన వారి ఆదేశాలను పాటించాల్సిన పరిస్థితి. తాజాగా విశాఖ రుషి కొండ తవ్వకాలు, నిర్మాణాల విషయంలో సుప్రీం ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా అక్కడ జరుగుతున్న పనులను గమనిస్తే అధికారులను బలిపశువులను చేసే దిశగా జగన్ వారి చేత నిబంధనలు ఉల్లంఘించైనా సరే పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చారని అనిపించక మానదు. రిషికొండ నిర్మాణాలపై ఇప్పటికే హైకోర్టులో కేసు నడుస్తోంది.రిషికొండ తవ్వకాలపై ఇప్పిటికే సుప్రీం కోర్టు విస్పష్ట ఆదేశాలు ఇచ్చింది. కొండ కొత్తగా ఎటువంటి తవ్వకాలూ చేపట్ట వద్దనీ, నిర్మాణాలు కూడా గతంలో నిర్మాణాలు ఉన్న చోటనే చేపట్టాలని విస్పష్ట రూలింగ్ ఇచ్చింది. అయితే సుప్రీం తీర్పును యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రిషి కొండలో తవ్వకాలూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్త ప్రాంతాలలో నిర్మాణాలూ ఆఘమేఘాల మీద కొనసాగుతున్నాయి. సుప్రీం ఆదేశాలలో ఏక్కడో అక్కడ నిర్మాణాలు చేపట్టవచ్చని ఉంది కనుక మనం ఎక్కడ అనుకుంటే అక్కడే నిర్మాణాలు చేసేద్దామన్న రీతిలో ఇష్టారీతిన నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది.అది కూడా వందల మంది కార్మికులను నియమించి వాయు వేగంతో నిర్మాణాలుపూర్తి చేస్తున్నది. భవిష్యత్ లో సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలితే.. కోర్టును తపపుదోవ పట్టించినందుకు, ఆదేశాలను ఉల్లంఘించినందుకు బోనెక్కాల్సింది ముఖ్యమంత్రి కాదు. దగ్గరుండి పనులు చేయించిన మంత్రులూ కాదు. అధికారులే. అందుకే జగన్ పాలనలో అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కగా మారింది. నిబంధనల మేరకే పని చేస్తామంటూ సీఎం ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. కోర్టు బోనెక్కి తప్పు నిబంధనల ఉల్లంఘన నిరూపితమైతే శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్ అధికారులు కోర్టు ఆగ్రహానికి గురయ్యారు. తృటిలో శిక్షను తప్పించుకుని సామాజిక సేవ చేయడానికి అంగీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా పలువురు అధికారులు కేసుల్లో ఇరుక్కుని జైలు జవితం అనుభవించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జగన్ హయాంలో కూడా అదే విధంగా అధికారులు దోషులుగా నిలబెట్టైనా సరే పబ్బం గడుపుకుందామన్న రీతిలో జగన్ తీరు ఉందని పరిశీలకులు చెబుతున్నారు

# గుడివాడ వీడిన మిస్టరీ

విజయవాడ, జూలై 28, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన 15 బాలుడ్ని ఒక వివాహిత కిడ్నాప్ చేసిన మిస్టరీని పోలీసులు ఛేదించారు. అందరూ అనుమానించినట్టుగానే ఈ కేసులో షాక్‌కి గురి చేసే షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మాయమాటలు చెప్పి ఆ బాలుడ్ని తీసుకెళ్లిన మహిళ.. హైదరాబాద్‌లో అతనితో సహజీవనం చేసినట్టు తేలింది. స్థానికంగా కలకలం రేపిన ఈ కేసుని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ఫోన్ లొకేషన్ ఆధారంగా వివాహితని అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాల్లోకి వెళ్తే..గుడివాడ పట్టణంలో ఓ వివాహిత మహిళ (31) తన భర్త, నలుగురు పిల్లలతో నివాసముంటోంది. చిన్నారులతో సెల్ ఫోన్‌లో వీడియో గేమ్స్ తరచూ ఆడే ఈ వివాహిత.. ఎదురింట్లో ఉండే 14 ఏళ్ల బాలుడి పట్ల ఆకర్షితురాలయ్యింది. అతడ్ని శారీరంగా లోబర్చుకుంది. దీంతో.. ఆ అబ్బాయి పాఠశాలకు వెళ్లకుండా తరచూ ఆమె ఇంటికి వెళ్లేవాడు. ఇది గమనించిన బాలుడి తల్లిదండ్రులు.. అతడ్ని మందలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆ వివాహిత.. ఆ బాలుడు తనకు ఎక్కడ దూరమవుతాడోనన్న భయంతో ఎస్కేప్ ప్లాన్ వేసింది. అతనికి మాయమాటలు చెప్పి.. ఈనెల 19వ తేదీన బలవంతంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లింది. హైదరాబాద్ బాలానగర్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని.. బాలుడితో సహజీవనం చేస్తోంది.తొలుత తమ అబ్బాయి కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంతలో ఎదురింట్లో ఆ వివాహిత కూడా మాయమైన విషయం తెలియడంతో.. ఆమెనే తమ పిల్లాడ్ని కిడ్నాప్ చేసిందని బాలుడి పేరెంట్స్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్నుంచే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కట్ చేస్తే.. కొన్ని రోజుల తర్వాత ఆ బాలుడు తిరిగి ఇంటికి వెళ్లిపోవాలని అనుకున్నాడు. డబ్బులు లేకపోవడంతో.. తనకు డబ్బులు పంపాలని స్నేహితులు, చుట్టుపక్కల వారికి మెసేజ్ చేశాడు. ఎవరూ స్పందించకపోవడంతో నేరుగా తల్లిదండ్రులకే ఫోన్ చేసి.. తాను హైదరాబాద్‌లో ఉన్నానని, ఇంటికి వస్తానని చెప్పాడు.అప్పటికే బాలుడి కోసం కొన్ని ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలోనే బాలుడు ఫోన్ చేసిన విషయం తెలిసి, అతడు మాట్లాడుతున్నప్పుడే సెల్‌ఫోన్ లొకేషన్‌ని పసిగట్టారు. రాత్రి వారి ఇంటికి వెళ్లి.. ఇద్దరినీ అదుపులోకి తీసుకొని, గుడివాడకు తీసుకొచ్చారు. బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు.. వివాహితపై కిడ్నాప్, ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

# 27 నుంచి 5 వరకు బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూలై 28, (న్యూస్ పల్స్)తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. జిల్లా యంత్రాంగంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు ఈవో ధర్మారెడ్డి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది టీటీడీ. బ్రహ్మోత్సవాలు జరిగి సెప్టంబర్ 27 నుంచి అక్టోబర్ 5వ తేది వరకు సర్వదర్శన భక్తులకు మాత్రమే దర్శనానికి అనుమతిస్తాం అన్నారు ఈవో ధర్మారెడ్డి. సామాన్య భక్తులుకు ప్రాధాన్యత ఇచ్చేందుకే కీలక నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. సెప్టెంబర్ 27వ తేదీన ధ్వజారోహణం సందర్భంగా శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం జగన్ పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.అక్టోబర్ 1వ

తేదిన గరుడ వాహనం,5వ తేదిన చక్రస్నానం కార్యక్రమం. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసాం. అక్టోబర్ 1వ తేదీన గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలు అనుమతించం అన్నారు. వాహన సేవలు ఉదయం 8 గంటలకు ?.రాత్రి 7 గంటలకు నిర్వహిస్తాం అని ఈవో ధర్మారెడ్డి తెలిపారు. మరోవైపు తిరుమలకు భక్తుల రద్దీ పెరిగింది. రోజూ 70 నుంచి 80 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. సర్వదర్శనానికి 8 గంటల సమయం పడుతోంది.నిన్న శ్రీవారిని 73,375 మంది భక్తులు దర్శించుకున్నారు. త లనీలాలు సమర్పించిన భక్తులు 31,117 మంది. హుండీ ఆదాయం రూ.4.71 కోట్లుగా టీటీడీ తెలిపింది.

# దేవ దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం

-నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

శ్రావణ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం శుక్రవారంతో ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు , విశిష్ట పండుగలు రానున్నాయి.సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు , శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధరకాల పూజలు , వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. శివారాధనకు ఎంతో విశిష్టత: శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివపూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.సోమవారాల్లో శివుడి ప్రీత్యా ర్థం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా , అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు. మంగళ గౌరీ వ్రతం: శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్వాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. వరలక్ష్మి వ్రతం : శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మి దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పటించాలి. శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే అని పటిస్తూ కంకణం చేతికి కట్టుకోవాలి. అలాగే మంత్రాలను పటిస్తూనే ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశ్వీరాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం , మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి. శ్రావణ మాసంలోని విశిష్టతలు..శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. శుక్ల పక్ష పౌర్ణమి:



శ్రావణపౌర్ణమి , రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర , సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ , వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు.కృష్ణపాద్యమి , హయగ్రీవ జయంతి , కృష్ణపక్ష విదియ , రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి , పొలాల అమావాస్య , గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

# ఏపీలో బార్ల దరఖాస్తులతో భారీ ఆదాయం

విజయవాడ, జూలై 28, అసలే ఆదాయం లేక అప్పులతో నెట్టుకొస్తోందనే విమర్శల్ని ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బార్‌ల రూపంలో భారీ ఆదాయం సమకూరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్త బార్ల లైసెన్స్‌ల జారీకి దరఖాస్తులను ఆహ్వానించగా మద్యం వ్యాపారుల నుంచి మస్తు స్పందన వచ్చింది. 123 పట్టణ స్థానిక సంస్థల్లో మొత్తం 840 బార్‌లకు ఒక్కో అప్లికేషన్ చొప్పున వస్తుందని అధికారులు అనుకోగా వాళ్ల అంచనాలు తలకిందులయ్యాయి.అనూహ్యంగా 1672 దరఖాస్తులు వచ్చాయి. స్థానిక జనాభాను బట్టి ఆయా బార్‌లను ముఖ్యంగా మూడు కేటగిరీలుగా విభజించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.5 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.7.5 లక్షలు, 5 లక్షల కన్నా ఎక్కువ జనాభా ఉంటే రూ.10 లక్షలుగా అప్లికేషన్ ఫీజులను నిర్ణయించారు. ఇవి నాన్-రిఫండబుల్. ఈ నేపథ్యంలో దాఖలైన మొత్తం దరఖాస్తుల ద్వారానే కనీసం 100 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.ఇప్పటికే 1,308 మంది అప్లికేషన్ ఫీజు కట్టేందుకు చలాన్లు తీసుకున్నారు. 834 మంది లైసెన్స్ అప్లికేషన్ ఫీజు పే చేశారు. 1672 మందిలో కనీసం 1300 మంది రుసుము చెల్లించినా పెద్దమొత్తంలోనే జమవుతుందని పేర్కొంటున్నారు. దరఖాస్తులే ఈ రేంజ్‌లో వచ్చాయంటే ఇక వేలంలో పోటీ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించొచ్చు. బార్ల కోసం కాంపిటీషన్ తీవ్రంగా ఉంది కాబట్టి చివరికి భారీగానే ఆదాయం వస్తుందని లెక్కలేస్తున్నారు.గతంలో ఒక్కసారి బార్ లైసెన్స్ తీసుకున్నాక దాన్ని ఏటా రెన్యువల్ చేసుకుంటే సరిపోయేది. కానీ జగన్ సర్కారు కొత్తగా లైసెన్స్‌ల జారీ కసరత్తును మొదలుపెట్టింది. దీనికోసం ఇ-వేలం విధానాన్ని అనుసరిస్తోంది. వైఎస్సార్సీపీ గవర్నమెంట్ నూతన బార్ పాలసీని మూడేళ్ల కాలానికి ప్రకటించటం, దీంతోపాటు ఎన్నికల సమయంలో సంపూర్ణ మద్యపాన నిషేధ హామీ కూడా ఇచ్చింది. బార్‌ల లైసెన్సుల ఫీజును పెంచింది. మరోవైపు మద్యం షాపులను తన అధీనంలోకి తీసుకుంది.దీంతో మద్యం వ్యాపారుల నుంచి ఆశించిన స్పందన వస్తుందా రాదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ అనుమానాలను పటాపంచలు చేస్తూ మద్యం వ్యాపారులు ఉత్సాహంగా ముందుకొచ్చారు. మద్యం షాపులు తమ చేతిలో లేకపోవటంతో వాళ్లు ఖాళీగా ఉన్నారు. బార్ ఏర్పాటు ఖరీదైన వ్యవహారం అయినా బిజినెస్ బాగా జరుగుతుందనే ఆశాభావంతో బార్ లైసెన్స్ అప్లికేషన్ల దాఖలు విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయలేదు.ఎక్సైజ్ శాఖ వెబ్‌సైట్‌ని దరఖాస్తులతో ముంచెత్తారు. బార్లను చేజిక్కించుకునేందుకు విపరీతంగా పోటీపడ్డారు. కొత్త బార్‌లకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకునే గడువు బుధవారంతో ముగిసింది. అప్లికేషన్ల ద్వారా ఇంత డబ్బు వస్తుందని ప్రభుత్వం అస్సలు అనుకోలేదు. నిధుల కొరతతో తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కాస్త ఊరట కలిగించే అంశమేనని చెప్పొచ్చు.

# విజయవాడకు చేరుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల బస్సు యాత్ర

విజయవాడ : పాఠశాల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేపట్టిన బడి కోసం బస్సు యాత్ర గురువారం విజయవాడకు చేరుకుంది. ఎమ్మెల్సీలు ఒక పాఠశాలకు చేరుకోగానే అక్కడి చిన్నారులు బడి ఇక్కడే ఉండాలని కోరారన్నారు. పాఠశాల విద్యా కమిటీలు, పంచాయతీల తీర్మానాలు లేకుండా ప్రభుత్వం పాఠశాలల విలీనానికి సిద్ధమైందని ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతూ ఈ యాత్ర పలాస నుంచి పెనుగొండ వరకు జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కూల్‌కు వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి చదువుకున్న స్కూల్‌కు వెళ్లామని, తాము ఎక్కడికి వెళ్లిన ప్రభుత్వం నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పాఠశాలల విలీనం వద్దని కోరుతున్నారని చెప్పారు. ఒక్కసారి ప్రభుత్వం బయటకొచ్చి చూస్తే ఎంతమంది పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే హక్కు తమకు ఉందని, జీతం తీసుకునే ఉపధ్యాయులకు కూడా ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు.

# అధీర్ రంజన్ చౌదరిపై కఠిన చర్యలు తీసుకోవాలి: సోము వీర్రాజు



అమరావతి : కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు మండిపడ్డారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో అధీర్ రంజన్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును అవమానించారని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించలేదని ప్రశ్నించారు. ఇలాంటి చెడు మనస్తత్వం ఉన్న వ్యక్తిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక గిరిజన మహిళ దేశానికి రాష్ట్రపతి కావడం కాంగ్రెస్‌కు బాధ కలిగిస్తోందని, ఆదివాసీలంటే కాంగ్రెస్‌కు తిరస్కార భావమని అన్నారు. రాష్ట్రపతి పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని పిలుపిచ్చారు. ఏపీ (ఒఖ)లో జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని సోము వీర్రాజు పేర్కొన్నారు.కాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరి 'రాష్ట్రపత్ని' అని సంబోధించారు. రాష్ట్రపతిని అధీర్ అవమానించారంటూ బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసనకు దిగారు. ఆయన రాష్ట్రపతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అటు రాజ్యసభలోనూ ఆందోళన చేపట్టారు. బీజేపీ నిరసనలతో ఉభయ సభలు అట్టుడికాయి. నిరసనల మధ్య రాజ్యసభ వాయిదా పడింది.

# నిద్రమత్తులో డ్రైవర్

ఒంగోలు, జూలై 28, ప్రకాశం జిల్లా దర్శి సమీపంలో గురువారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు అలసిపోయి నిద్రమత్తులో ఉన్న డ్రైవర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. అదృష్టవశాత్తూ ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు, అయితే వారిలో ఐదుగురికి గాయాలయ్యాయి , పోలీసులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీకావేరి ట్రావెల్స్‌కు చెందిన ఏపీ27యూబీ5465 నంబరు గల బస్సు బుధవారం రాత్రి 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం ఉదయం కనిగిరి చేరుకోనుంది. దర్శి మండలం వెంకటాచలం పల్లి వద్దకు బస్సు వచ్చే సమయానికి డ్రైవర్ నిద్రమత్తులో పడి చక్రం అదుపు తప్పి పడిపోయాడు. బస్సు రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూకి బోల్తా పడింది.స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు, 108కి సమాచారం అందించారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రయాణికులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించాలని ఆదేశించారు. మిగిలిన ప్రయాణీకులు క్షేమంగా బయటపడ్డారు, స్థానిక పరిపాలన వారి గమ్యాన్ని చేరుకోవడానికి ఏర్పాట్లు చేసింది. దర్శి సబ్ డివిజన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఒక్క ఉద్యోగం రాలేదు దేవినేని



మైలవరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన మూడేళ్ల పరిపాలనలో ఏ ఒక్క యువకుడికి ఉద్యోగం ఇచ్చిన పాపం లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమ ర్శించారు.కృష్ణా జిల్లా మైలవరం పట్టణంలో జాబ్ క్యాలెండర్పై మాజీ మంత్రి నాయకత్వంలో టిడిపి నాయ కులు నిరసన ప్రదర్శన చేశారు. 2, 30, 000 ఉద్యోగాల భర్తీ చేస్తానని నాడు యూనివర్సిటీలు కళాశాలలో తన పేటీఎం మనుషులను పెట్టుకొని మాట్లాడించి ప్రత్యేక హోదా వస్తేనే మనకు పరిశ్రమలు ఉద్యోగాలు వస్తాయి అని యువతను మోసం చేసిన ఫేక్ ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి తన కార్యకర్తలకు వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చుకొని నేను ఏదో గొప్పగా ఉద్యోగాలు ఇస్తున్నానని తన సొంత పత్రికలో కోట్ల ప్రజాధనం వృధా చేసి యువతను మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డిని గద్దదించేవరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత పోరాడుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఫిష్ మార్ట్ చికెన్ షాపులు వైన్ షాపులు చీప్ లిక్కర్ అమ్మే ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ యువతని మోసం చేస్తున్న ఈ దుర్మార్గం ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేడు. తెలుగుదేశం పార్టీ హయాంలో నాసిరకం మందు గంజాయి డ్రగ్స్ లను అరికడితే ఈ ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి గంజాయి జే బ్రాండ్ మందు చీప్ లిక్కర్ డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్మటం యువత జీవితాలను నాశనం చేయటమే అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏదైతే తన పాదయాత్రలో విడుదల చేస్తానన్న వార్షిక క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తాం యువతకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలియజేశారు.

# శివయ్య నీ రథానికి రక్షణ కరువాయ

కడప కడప నగరం దేవుని కడప ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయానికి కొన్ని సంవత్సరాల క్రితం కొందరు భక్తులు నూతన రథాన్ని తయారు చేయించిఇచ్చారు. ఆ రథాన్ని ఆలయ రాజ గోపురానికి ఆగ్నేయ దిశలో ఉంచారు. రథం ఎండకు ,వానకు తడవకుండా రేకుల సెల్టర్ అయితే వేశారు కానీ , రథం క్రింది భాగంలో ఓపెన్ గా వదిలేశారు. రథం ప్రాంతంలోకి అనేక చిత్తుకాగితాలు, చెత్తాచెదారము ,ఎండుటాకులు పేరుకుపోయి ఉన్నది. రథాన్ని పాలతిన్ కవర్తో కప్పి ఉంచి ఉన్నారు. ఎవరైనా ఆకతాయిలు ,తెలియని పిల్లలు ఒక చిన్న అగ్గి నిప్పు రగల చేస్తే బగ్గుమని రథం దగ్ధమయ్య ప్రమాదం ఉన్నది. చేతులు కాలిన తర్వాత చేతులు తుడుచుకోవడం కంటే ముందు జాగ్రత్త చర్యనే మేలు....అని స్వామివారి భక్తులు అనుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు వివిధ రథాలు వివిధ రకాల ప్రమాదాలకు గురైన విషయం తెలిసినదే. ఆలయ అధికారులు స్పందించి రథానికి తగు రక్షణ చర్యలు పటిష్ఠంగా చేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఆరోగ్య రక్షణకే మెడికల్ క్యాంపు

కమాన్ పూర్ ఆరోగ్య రక్షణకే ప్రభుత్వం మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తుందని జూలపల్లి సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వర్షాకాలం దృష్ట్యా జ్వరాలు వ్యాపించే అవకాశం ఉన్నందున జూలపల్లి సర్పంచ్ బోల్లపల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించుకున్నారు. పరీక్షలు నిర్వహించి వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ బి అశోక్ కుమార్ జి తిరుపతయ్య పంచాయతి కార్యదర్శ వెంకటరమణారెడ్డి ఉప సర్పంచ్ పోలు దాసరి సాయికుమార్ ఏఎన్ఎంలు వినోద మెటిల్ డ లు ,ఆశ వర్కర్లు కారోబార్ బర్ల భమయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# కెఎ పాల్‌కు చేదు అనుభవం

కాకినాడ, జూలై 28,ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్‌కు చేదు అనుభవం ఎదురైంది. కాకినాడ సీబీయం కళాశాల గ్రౌండ్‌లో పాల్ కాన్వాయ్‌ని బంధించారు స్థానిక పాస్టర్, ఫైనాన్షియర్లు. తమకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలని, ఆ డబ్బులను అడిగితే పాల్ బెదిరింపులకు పాల్పడుతున్నారని పాస్టర్ రత్నకుమార్ తెలిపారు. దీంతో పాల్ కాన్వాయ్ రెండు కార్లను సీబీసీఎన్‌సీ కాంపౌండ్‌లో ఉంచినట్లు రత్నకుమార్ తెలిపారు. అయితే పాల్‌కు పాస్టర్ రత్నకుమార్ మధ్య ఆర్థిక లావాదేవీల గొడవలు ఉన్నాయని, డబ్బులు ఇవ్వకపోవడమే కాకుండా తమపై బెదిరింపులకు దిగుతున్నారని అందుకే పాల్ కాన్వాయ్‌ని అడ్డుకున్నట్లు తెలిపారు.కాగా, కేఏ పాల్ బౌన్సర్లు గేటు తాళాలను బలవంతంగా తీసే ప్రయత్నం చేయగా, వారిని అడ్డుకున్నట్లు తెలిపారు. దీంతో పాల్ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. అయితే పాల్ రెండు కార్లను హోటల్ వద్ద పార్క్ చేస్తుండగా, పాస్టర్ వచ్చి తమ స్థలంలో పార్క్ చేసుకోవాలని కోరాడు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు చినుకు పడితే చాలు గుంతలు చిత్తడే



కౌతాళం ( విభారె) మండల పరిధిలో కౌతాళం కౌతాళం నుంచి బాపురం మార్గమధ్యంలో మరమ్మతులకు నోచుకోని గుంతలతో ద్విచక్ర వాహనాలకు ప్రమాదకరంగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు గత రెండు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోవడం లేదని నాయకులు అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చినుకు పడితే చాలు గుంతలు నీరుని లో చేరి వాహనాలకు రాకపోకలకు ప్రమాద నిలయంగా మారిందని ఆర్అండ్బీ అధికారులు మాత్రం ఏమీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు గుంతలో పడి కాలు చేయి విరిగిపోతున్నాయి మూగ గాయలు తగులుతున్నాయి వాహన దారులుతెలుపుతున్నారు.

## పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ఆత్మకూరు ( విభారె) పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బైర్లూటి పి హెచ్ సి వైద్యాధికారి పవన్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి గిరిజనులకు సూచించారు. మండల పరిధిలోని అమలాపురం గూడెంలో డెంగీ నివారణ మాసోత్సవాల ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మోహన్ హెల్త్ సూపర్వైజర్ భ్రమరాంబ ఎంఎల్ హెచ్ పి రజిత అంగన్వాడి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంఆత్మకూరు ఉదయం ప్రతినిధి: పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బైర్లూటి పి హెచ్ సి వైద్యాధికారి పవన్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి గిరిజనులకు సూచించారు. మండల పరిధిలోని అమలాపురం గూడెంలో డెంగీ నివారణ మాసోత్సవాల ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ మోహన్ హెల్త్ సూపర్వైజర్ భ్రమరాంబ ఎంఎల్ హెచ్ పి రజిత అంగన్వాడి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నీరు నిలవడంతో నష్టపోతన్నాం జిందాల్ వాహనాలను ఆపినా రైతులు

గడివేముల ( విభారె), : జిందాల్ పరిశ్రమకు చెందిన మైనింగ్ ఈ ప్రాంతంలోని నీరు పంట పొలాల్లో నిల్వ ఉండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని బూజనూరు గ్రామానికి చెందిన రైతులు వాపోయారు. పరిశ్రమకు చెందిన వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు నీరు పొలాల్లో నిల్వ ఉండటం వల్ల పంటల దిగుబడి తగ్గుతుందని అన్నారు. పంట కోతకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు 2018 నుంచి పంట నష్టపోతున్నామని రైతులు వాపోయారు.

# కడపలో టిడిపి రాజకీయం



బద్వేలు ( విభారె), కడప జిల్లాలో పలువురు మాజీ నేతలు టిడిపి లోకి వచ్చేందుకు రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో మాజీ మంత్రి డిఎల్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎం.వి.మైసూరా రెడ్డి వీరశివారెడ్డి, వరదరాజులరెడ్డి, పులివెందుల సతీష్ రెడ్డిలు ఉన్నట్లు సమాచారం.మాజీ శాసన మండలి వైస్ చైర్మన్, టిడిపి మాజీ నేత సతీష్ రెడ్డినీ తిరిగి పార్టీలోకి ఆహ్వానించేందుకు పార్టీ అధిష్టానం సూచన మేరకు పులివెందుల పార్టీ ఇంచార్జి బీటెక్ రవి బుధవారం పులివెందుల కు చెందిన టిడిపి నేతలను రాయబారులుగా పంపి చర్చించినట్లు సమాచారం. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎమ్మెల్సీ బీటెక్ రవి సూచన మేరకు పులివెందులకు చెందిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, సీనియర్ నాయకులు తొండూరు శివ మోహన్ రెడ్డి, బాలస్వామి రెడ్డి , టూ గుట్ల సిద్ధారెడ్డి తదితరులతో కూడిన బృందం వేంపల్లి లోని సతీష్ రెడ్డి స్వగృహంలో బుధవారం సుదీర్ఘంగా చర్చించారు.అలాగే నియోజకవర్గంలోని సతీష్ రెడ్డి అనుచరులు అభిమానులు కూడా వేంపల్లె కు

**మళ్లీ పార్టీ లోకి రానున్న కీలక నేతలు**
**మాజీ ఎమ్మెల్సీ సతీష్ కోసం బీటెక్ రవి రాయబారం!**

తరలి వచ్చి మీరు పార్టీలోకి రావాలంటూ ఆయనను గట్టిగా కోరారు. ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన తరువాత సతీష్ రెడ్డి ఏ నిర్ణయం ప్రకటించ లేదు . ఇక మీడియాలో అయితే సతీష్ వర్సెస్ బీటెక్ రవి అంటూ పెద్ద ఎత్తున సంచలన వార్తలు వెలువడ్డాయి. టిడిపిని సతీష్ రెడ్డివీడిన తరువాత తన పనులు తాను చేసుకుపోతున్నారు. తన అనుచరులు, అభిమానులతో మాత్రం నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తిరిగి పార్టీలోకి వస్తారని వార్తలు సంచలనం సృష్టించాయి. బుధవారం పులివెందుల టిడిపి నాయకులు పార్థసారధి రెడ్డి , శివ మోహన్ రెడ్డి, బాలస్వామి రెడ్డి , షబ్బీర్ లు తదితరులు ప్రయత్నం చేశారు.కానీ పార్టీలోకి వచ్చేందుకు సతీష్ రెడ్డి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. విలేకరులు అడిగిన కూడా ఆయన సమాధానాన్ని దాటవేశారు. మరోవైపు సతీష్ రెడ్డితో చర్చించిన పులివెందల నేతలు మాత్రం ఆయన సానుకూలతను వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే కడప లో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీలోకి వచ్చే మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులను తప్పకుండా ఆహ్వానిస్తామని ప్రకటించడం విశేషం. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి కూడా పార్టీ లోకి వస్తారా అని చర్చ కూడా సాగుతోంది. మరోవైపు జిల్లాలోని డి ఎల్ రవీంద్రనాథ్రెడ్డి, వీరశివారెడ్డి, మైసూరారెడ్డి, వరదరాజులరెడ్డి,కడప దుర్గా ప్రసాద్ ఇతర నేతలు కూడా తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.

# స్వామివారి ఆలయంలో భక్తుల సందడే సందడిమొదలైన శ్రావణ మాస సంబరాలు



కౌతాళం : ఉరుకుంద లో వెలసిన (ఊరుకుంద) ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీ శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం గురువారం అమావాస్య విశేష దినోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కోరిన వారికి కోరికలు నెరవేర్చే కొలిచే కొంగు బంగారం ఈరన్న స్వామి. భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షం స్వామి వారి విశేష దినోత్సవన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ ను పూలు వెండి ఆభరణాలు తో అలంకరించారు. ఉదయం ఏడు గంటల సుప్రభాత సేవ నుంచి రాత్రి ఏడు గంటల వరకు మంగళ హారతి నిర్యహించరు. ప్రత్యేక రుసుము చెల్లించి అనుమతి పొందిన భక్తుల సమక్షంలో ఎనిమిది నుంచి పది వరకు అవినేటి మండపంలో స్వామి వారికి పంచామృత అభిషేకలు సాయంత్రం ఆరు నుంచి ఏడూ వరకు ధ్వజ స్థంభం వద్ద ప్రకరోత్సవాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి మహా నైవేద్యాన్ని సమర్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తలకు అన్ని రకాల వసతులు ఆలయ అధికారులు కల్పించారు. భక్తులు దేవుని దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు అన్ని వసతులు కల్పించరు.

# పెళ్లి ఇంట్లో దొంగతనం

ఆదోని ( విభారె) : ఆదోని పట్టణం లోని గో కార్ జెండా వీధిలోని పెళ్లి ఇంట్లో దొంగతనం జరిగింది ఈ నెల 25వ తేదీన షేర్ మహమ్మద్ అనే యువకుడిని వివాహం కర్ణాటక రాష్ట్ర మాన్వి పట్టణంలో జరిగింది ఆ రోజు పెళ్లి కొడుకు షేక్ మహమ్మద్ తో పాటు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో మాన్వి కి వెళ్లారు 26వ తేదీ రాత్రి ఇంటికి తిరిగి ఇంటికి వచ్చారు అయితే ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో పగలగొట్టి అందులో ఉన్న రూ 1.68 లక్షల నగదుతో పాటు నాలుగున్నర తులాల బంగారం నగదు 70 తులాల వెండి పట్టీలు అపహరించినట్లు గుర్తించారు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో షేక్ మహమ్మద్ ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకుని క్యాట్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పీరా తెలిపారు

## చికిత్స పొందుతూ రైతు మృతి

బేతంచెర్ల ( విభారె), : ఆత్మహత్య అనంతరం చేసిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతి చెందారు పోలీసులు తెలిపిన వివరాలివి మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన పెద్ద బాలి లి రెడ్డి 60 కి ఐదు ఎకరాల సొంత పొలం ఉంది తన పొలంలో వేరుశనగ చామంతి కంది పంటలు సాగు చేసిన సరైన పంటల దిగుబడి రాకపోవడంతో ఈ ఏడాది మిరప పంట సాగు చేశాడు పంటల దిగుబడి రాకపోవడంతో పంటలు సాగు చేయడానికి ఇతరుల వద్ద సుమారు రూ 10లక్షల అప్పు చేశారు అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో వాటిని ఎలా తీర్చాలో తెలియక పొలంలో ఈనెల 22వ తేదీన పురుగుల మందు తాగాడు దీంతో ఆయనను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే కోలుకోలేక మృతి చెందారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు

## విద్యార్థి దశ నుండే అలవరుచుకోవాలి

రైల్వేకోడూరు (జూలై 28 : రైల్వేకోడూరు లోని స్థానిక పట్టణంలో రవీంద్ర భారతి పాఠశాలనందు నాయకత్వ లక్షణాలు పెంపొందించు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేంద్ర తెలిపారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టువంటి రైల్వేకోడూరు అగ్నిమాపక ప్రధాన అధికారి కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాల్యం నుండే క్రమశిక్షణతో కూడిన విద్యను అందుకోవాలని, సంస్కారం, విలువలతో కూడినటువంటి విద్య సమాజానికి ఉపయోగ కరమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు నాయకత్వం వహించిన పిల్లలకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. పాఠశాల నాయకుడు మిగిలిన నాయకులతో కలిసి తమకు ఇచ్చిన బాధ్యతలను తప్పక నెరవేరుస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి స్కూల్ ఇన్ చార్జ్ వసంత, సౌజన్య, పీ ఈ టీ బాల సుబ్బయ్య, మేనేజర్ శ్రీధర్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోలీవుడ్ అంతా దిగొస్తోంది..కానీ రెహమాన్ మాత్రం రాలేదే!



కోలీవుడ్ స్టార్ హీరోలు-దర్శకులు టాలీవుడ్ వైపు టర్న్ తీసుకొంటోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్టార్ హీరోలు విజయ్.. ధనుష్ లు తెలుగులో ఎంట్రీ ఇచ్చేసారు. సూర్య..కార్తీ..విక్రమ్..శివ కార్తికేయన్..విజయ్ ఆంటోనీ లాంటి వారు సైతం సరైన స్క్రిప్ట్ కుదిరితే లాంచ్ అవ్వడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే ఈ ఐదురు అనువాద చిత్రాలతో టాలీవుడ్ లో ఫేమస్ అయ్యారు.తమకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నారు. ఇక దేశం గర్వించదగ్గ దర్శకుడు శంకర్ రామ్ చరణ్ తో పాన్ ఇండియా సినిమా తెరకెక్కిస్తూ లాంచ్ అవుతున్నారు. అటుపై శంకర్ మరింత మంది టాలీవుడ్ స్టార్లతో పనిచేయడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. 'గాడ్ ఫాదర్' సినిమాతో మోహన్ రాజా కూడా ఎంట్రీ ఇస్తున్నారు.'వినోదయ్య సీతమ్' ని పవన్ కళ్యాణ్ తో రీమేక్ చేస్తూ యాక్టర్ కమ్ డైరెక్టర్ సముద్రఖని ఎంట్రీ ఇచ్చేస్తున్నాడు. ఇక యాక్షన్ డైరెక్టర్లు హరి..శివ లాంటి వారు తెలుగు హీరోల్ని సెట్ చేసే పనిలో ఉన్నారు. ఇక లింగు స్వామి 'ది వారియర్' తో...'స్పైడర్' తో మురుగదాస్ ఇప్పటికే లాంచ్ అయిపోయారు. ఇలా కోలీవుడ్ దిగ్గజాలంతా ఒకరు వెంట మరొకరు టాలీవు?డ లో ఎంట్రీ షురూ చేస్తున్నారు.కానీ సంగీత దిగ్గజం..స్వరమాంత్రికుడు ఏ. ఆర్. రెహమాన్ ఎంట్రీ ఎప్పుడన్నది? ఇంకా క్లారిటీ రావడం లేదు. అప్పట్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన 'సైరా నరసింహారెడ్డి' సినిమాకు సంగీతం అందించాలి. మాట మంతి సైతం జరిగింది. సినిమా చేయడానికి రెహమాన్ అంగీకరించారు. కానీ చివరి నిమిషంలో బిజీ షెడ్యూల్ కారణంగా ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు.అయితే రెహమాన్ ఎగ్జిట్ అవ్వడం వెనుక అప్పట్లో ఓ కారణం ప్రధానంగా తెరపైకి వచ్చింది. భాషా బేధం కారణంగానే... రెహమాన్ సైరాకి సంగీతం అందించడానికి నిరాకరించారని ఓ విమర్శ తెరపైకి వచ్చింది. దీనిపై ఇన్ సైడ్ ఇండస్ట్రీ సహా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చే సాగింది. చిరంజీవి సైతం ఈ విషయం గురించి మాట్లాడటానికి అసంతృప్తిని వ్యక్తం చేసారు.సైరా నుంచి తప్పుకున్న తర్వాత రెహమాన్ వెంట వెంటనే కోలీవుడ్ సినిమాలకు సంగీతం అందించడం.. అందులో ఓ సినిమా కోసం ప్రత్యేకంగా పనిచేయడం... విదేశాల్లో షోస్ కమిట్ మెంట్ వంటివి జరిగాయి. అలాగే కొన్ని బాలీవుడ్ సినిమాలకు పనిచేసారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రేక్షకుల్లో రెహమాన్ పై అసంతృప్తి జ్వాల పెద్ద ఎత్తునే తెరపైకి వచ్చింది.అయితే వీటిని స్వరమాత్రికుడు పెద్దగా పట్టించుకోలేదు. మరి తాజా సన్నివేశం నేపథ్యంలో...కోలీవుడ్ దిగ్గజాలంతా టాలీవుడ్ కి వస్తోన్న తరుణంలో రెహమాన్ సార్ తెలుగు సినిమా విషయంలో పునరాలొచిస్తారేమో చూడాలి.

# ఇది 'ఇస్మార్ట్ శంకర్' రీమేక కాదా..?




బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం మన స్టార్ హీరోలు దర్శకులు సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. బిగ్ బడ్జెట్ సినిమాలు పాన్ ఇండియా సినిమాలకు బాలీవుడ్ లో మంచి డిమాండ్ అయితే ఏర్పడింది.ఇక గతంలో కంటే ఇప్పుడు బాలీవుడ్ టాలీవుడ్ పైనే కాస్త ఎక్కువగా ఫోకస్ చేసింది అని చెప్పవచ్చు. నిర్మాత కరణ్ జోహార్ కూడా తెలుగు దర్శకులతో సినిమాలు చేసేందుకు కాస్తా ఎక్కువగానే ఆసక్తి చూపిస్తున్నారు. లైగర్ సినిమాను పూరి తో కలిసి కరణ్ జోహార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.లైగర్ సినిమాతో పూరి జగన్నాథ్ కూడా కరణ్ జోహార్ కు చాలా దగ్గరయిపోయారు. ఇక రీసెంట్ గా విడుదలైన ఒక సినిమా టీజర్ ను చూస్తూ ఉంటే కరణ్ జోహార్ పూరి ఇస్మార్ట్ శంకర్ సినిమాను రీమేక్ చేసినట్లుగా తెలుస్తోంది.టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలో 'స్క్రూ ధీలా' టైటిల్ టీజర్ విడుదలైంది. శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా టీజర్ లో టైగర్ అమాయకుడిగా కనిపించాడుఇక కిడ్నాప్ చేయబడిన మహిళ గురించి విన్న తర్వాత అతను ప్రతిస్పందించి విలన్లను చంపేస్తాడు. టైటిల్ టైగర్ యొక్క వైవిధ్యమైన క్యారెక్టరైజేషన్ సన్నివేశాన్ని బట్టి చూస్తే ఈ చిత్రం తెలుగు చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'కి రీమేక్ తప్ప మరొకటి కాదని అనిపిస్తుంది. అఫీషియల్ ఇంకా ఎలాంటి క్లారిటీ అయితే ఇవ్వలేదు గాని ఈ సినిమా కథను మేకింగ్ మార్చేసి 'స్క్రూ ధీలా' సినిమాగా రూపొందించారని తెలుస్తోంది.అసలైతే గతంలోనే చాలామంది ఇస్మార్ట్ శంకర్ సినిమాను హిందీలో రీమేక్ చేయాలని అనుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ అప్పటికే సినిమా హిందీలో డబ్ కావడంతో యూ ట్యూబ్ లోనే నార్త్ జనాలు బాగానే చూసేశారు. ఇక కొంతకాలం ఎదురు చూసి టైగర్ ష్రాఫ్ ఆ సినిమాను రీమేక్ చేసినట్లుగా తెలుస్తోంది.ఇంకా అఫీషియల్ గా అయితే ఇది ఇస్మార్ట్ శంకర్ రీమేక్ అని ఎవరు క్లారిటీ ఇవ్వలేదు. కథను మాత్రం హిందీ జానాల టేస్ట్ కు తగ్గట్టు అలాగే టైగర్ ష్రాఫ్ క్రేజ్ యాక్షన్ లుక్ కు సెట్ అయ్యే విధంగా సెట్ చేస్తున్నట్లు సమాచారం. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ప్రభాస్.. ఇంకా ఎన్ని రోజులు ఇలా?




టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం అత్యధిక భారీ బడ్జెట్ సినిమాలను లైన్లో పెడుతున్న హీరోలలో ప్రభాస్ టాప్ లిస్ట్ లో ఉంటాడు అని చెప్పవచ్చు. అంతేకాకుండా బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా అతను సినిమాలు చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఇప్పటికే బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో ఆదిపురష్ అనే సినిమాను చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయింది.ప్రస్తుతం చిత్ర యూనిట్ సభ్యులందరూ కూడా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే షూటింగ్ పనులు బాగానే కొనసాగుతున్నప్పటికీ సినిమా ప్రమోషన్స్ పై మాత్రం చిత్ర యూనిట్ పెద్దగా బాధ్యతగా లేకుండా ప్రవర్తిస్తున్నట్లు అభిమానులు నిరాశ చెందుతున్నారు. సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిన కనీసం ఇప్పటివరకు ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేయకపోవడం ఆశ్చర్యమైన అనుకుంటున్నారు.మరోవైపు ఐఈఉ 2 విడుదలై వంద రోజులు పూర్తయినా కూడా ప్రశాంత్ నీల్ కూడా అదే తరహాలో అప్డేట్స్ ఇవ్వకుండా ఫ్యాన్స్ కు చిరాకు తెప్పిస్తున్నారు.ఈ క్రమంలో ఆదిపురుష డైరెక్టర్ పై తీవ్రస్థాయిలో అభిమానులు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారు. గతంలో ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేస్తారని అనుకుంటే అది జరగకపోగా ఫ్యాన్స్ క్రియేట్ చేసిన పోస్టర్లనే ఆ దర్శకుడు థాంక్స్ చెబుతూ పోస్ట్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించింది.ఇక ప్రస్తుతం సోషల్ మీడియాలో డైరెక్టర్ ఓం రౌత్ కాస్త నిద్రలేస్తే మంచిది అంటూ మేలుకో ఓం రౌత్ అని ఒక ట్యాగ్ కూడా వైరల్ అయ్యేలా చేస్తున్నారు. షూటింగ్ ఫినిష్ అయినా కూడా ఇంతవరకు చిత్రం నుంచి ఎలాంటి అప్డేట్ అయితే ఇవ్వలేదు. ప్రస్తుతం విదేశాల్లో 3ఆ టెక్నాలజీకి సంబంధించిన వర్క్ జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాను కేవలం ఇండియాలోనే కాకుండా వివిధ దేశాల్లో కూడా భారీ స్థాయిలోనే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు.ఇక మొత్తానికి సినిమా అయితే సంక్రాంతికి విడుదల చేస్తామని మాట ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఒక్క పోస్టర్ అయిన విడుదల చేయకపోవడం ఆశ్చర్యమే. అసలు ఎందుకు లేట్ అవుతుంది అనే విషయంలో కూడా ఇప్పటివరకు ఎవరు పెద్దగా స్పందించడం లేదు. ఇక ప్రస్తుతం అభిమానుల ట్రెండింగ్ ఆవేశాన్ని చూసినా అయినా చిత్ర యూనిట్ స్పందిస్తుందో లేదో చూడాలి.

# టెస్ట్ క్రికెట్‌లో నయా సెన్సేషన్.. తొలి మూడు టెస్ట్‌ల్లో ఏకంగా 29 వికెట్లు..!

శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య టెస్ట్ క్రికెట్లో నయా సెన్సేషన్గా మారాడు. 30 ఏళ్ల లేటు వయసులో సుదీర్ఘ ఫార్మాట్లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ బౌలర్.. తన వైవిధ్యమైన స్పిన్ మాయాజాలంతో సరికొత్త రికార్డులు నెలకొల్పుతూ ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నంలా మారాడు. ఇప్పటివరకు ఆడిన 3 టెస్ట్ల్లో ఏకంగా 29 వికెట్లు నేలకూల్చిన ప్రభాత్.. తన జట్టును రెండు పర్యాయాలు ఒంటిచేత్తో గెలిపించాడు. తాజాగా పాక్తో జరిగిన రెండో టెస్ట్లో 8 వికెట్లు (3/80, 5/117) పడగొట్టి.. తన జట్టుకు అపురూప విజయాన్నందించిన (246 పరుగుల భారీ తేడాతో ఘన విజయం) ప్రభాత్.. అంతకుముందు ఆసీస్ సిరీస్లో రెండో టెస్ట్నూ రెచ్చిపోయి (6/118, 6/59) ఆర్థిక సంక్షోభంలో కొట్టిమిట్టాడుతున్న తన దేశానికి ఊరట కలిగించే విజయాన్నందించాడు. ఈ ప్రదర్శనతో రాత్రికిరాత్రి హీరో అయిపోయిన ప్రభాత్.. ఆతర్వాత పాక్పై తొలి టెస్ట్లోనూ చెలరేగి 9 వికెట్లు (5/82, 4/135) సాధించాడు. అయితే ఈ మ్యాచ్లో పాక్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ (160 నాటౌట్) సూపర్ సెంచరీతో రెచ్చిపోవడంతో పాక్ 342 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డు విజయం సాధించింది. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్లోనూ శక్తి వంచన లేకుండా బౌలింగ్ చేసిన ప్రభాత్కు మరో ఎండ్ నుంచి సరైన సహకారం లభించకపోవడంతో లంక భారీ టార్గెట్ను డిఫెండ్ చేసుకోలేకపోయింది. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన ఆసీస్, పాక్ లాంటి జట్లనే వణికించిన ఈ నయా స్పిన్ సెన్సేషన్.. ముమ్ముందు మరిన్ని రికార్డులను బద్దలుకొడతాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**